# పరిష్కారం

ఎ.రాజరాజేశ్వరి

సుశీలకి పెళ్లయి ముప్పయి సంవత్సరాలయినా, అత్త శేషమ్మ అంటే ఇప్పటికీ భయమే. ఆవిడకి ఏదయినా చెప్పాలన్నా, పని చేయించుకోవాలన్నా సూటిగా చెప్పదు. పెడసరంగా, వెటకారంగా మాట్లాడుతుంది. తన అభిప్రాయాలు ఎదుటి వారికి నచ్చుతాయో లేదో కూడా ఆలోచించక బలవంతాన వారినెత్తిన రుద్దుతుంది.

ఇంత వయసువచ్చినా, కమాండింగు పవరు కాస్త కూడా తగ్గలేదు. ప్రతి చిన్న విషయానికి కోడలితో గొడవపడి, తన అత్త స్థానబలాన్ని నిలబెట్టుకుంటూనే వుంటుంది. ఆవిడ ధోరణికి సుశీల చాలా బాధపడుతుంది. 'ఇంత వయసు వచ్చినా తనకి అత్తగారు తన మీద అజమాయిషీ చేస్తూనే వుంది. రేపు కోడలు వస్తే ఆ అమ్మాయి ముందు ఇలాగే తిడితే తనకు విలువ గౌరవం వుంటాయా?' ఒకసారి భర్త ముందు వాపోతే, అతడు తేలికగా నవ్వుతూ 'మా అమ్మ నిన్ను తిడితే, నువ్వు కోడలుని తిట్టు సరిపోతుంది' అన్నాడు.

ఎప్పుడూ శాంతంగా వుండే సుశీలకి ఛర్రున కోపమొచ్చింది. "ఇన్నాళ్ళుగా నేను మీ అమ్మ వలన పడే బాధ, నా వల్ల కోడలు పడాలా! ఇంకెప్పుడూ ఇలా మాట్లాడకండి" అంది.

సుశీల కొడుకు కృష్ణమూర్తికి సంబంధాలు వస్తున్నాయి. కానీ శేషమ్మ ఏదీ పడనివ్వడంలేదు. సుశీలకి మంచి సంబంధం చూసి సెటిల్ చేయాలని కోరిక. ఆ మాట భర్తతో అంటుంటే, శేషమ్మ చెవిలో పడ్డాయి. "కొడుకు పెళ్ళి చేసి, అత్తపెత్తనం చేద్దామనుకుంటున్నావా! నీ పెత్తనం నేను బ్రతికుండగా సాగదు" అంది కోడలితో హెచ్చరికగా.

సుశీల మొహం చిన్నబోయింది. 'ఎంత అణకువగా వున్నా, ఈవిడకి నామీద ఎందుకంత కోపం' అనుకుంది.

ఒక సంబంధం అందరికీ నచ్చింది. శేషమ్మకి కట్నం నచ్చితే, సుశీలకి ఆ అమ్మాయిలో చలాకీతనం, కలివిడితనం బాగా నచ్చాయి. కృష్ణమూర్తికి ఆ అమ్మాయి అందం నచ్చింది. మొత్తానికి ఈ సంబంధం ఏ గొడవా లేకుండా సెటిలయ్యింది. సుశీల భర్త సుశీలను పక్కకుపెట్టి, ప్రతి చిన్న పనికీ సలహా తల్లినే అడగసాగాడు. పెళ్లిలో తల్లి ఏ గొడవా పెట్టక శాంతంగా వుంటుందని అతడి యోచన. పెళ్లివారు అందరికీ మర్యాద ఒకెత్తు చేస్తే, శేషమ్మకి ప్రత్యేకంగా మర్యాదలు చేసారు. శేషమ్మకి పెళ్లివారు బాగా నచ్చారు. అయితే సుశీలతో గిల్లికజ్జాలు పెట్టుకోకుండా ప్రశాంతంగా వుండడం నచ్చలేదు. ఏదో ఒక వంకతో కోడలిమీద అరుస్తూనే వుంది. ఈ విషయం పెళ్లికూతురు శిరీష దృష్టిని దాటిపోలేదు. పరిస్థితిని ఆకళింపు చేసుకుంది. అత్తగారికన్నా, శేషమ్మని మంచి చేసుకుంటే రోజులు సాఫీగా గడుస్తాయని గ్రహించుకుంది.

సుశీలకి కోడలుతో సరదాగా కబుర్లు చెప్పాలని, ప్రేమగా చూసుకోవాలని కోరిక. కానీ శిరీష సుశీలని అసలు పట్టించుకోక, తెల్లారిలేచి శేషమ్మ వెనకాలే తిరగుతూ అమ్మమ్మా అంటూ ఆవిడతో కబుర్లు చెబుతూ పనిలో సాయం చేస్తూ ఆవిడ చుట్టూనే తిరగడంతో, శేషమ్మకి శిరీష అంటే వల్లమాలిన అభిమానం కలిగింది. ప్రతి విషయానికి శిరీషని సలహా అడగడం, తను చెప్పినట్లే చేయడం మొదలుపెట్టింది. శిరీష గొడవలోపడి, సుశీలను తిట్టడం మానేసింది. సుశీలకి అత్తగారిలో కలిగిన ఈ మార్పు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించినా శిరీష ప్రవర్తనకి చాలా బాధ అనిపిస్తోంది. తనవైపు చూడదు, మాట్లాడదు. ఏదయినా అడిగినా ముభావంగా జవాబిస్తుంది.

ఆ రోజు వైకుంఠ ఏకాదశి. శేషమ్మకి ఉపవాసం. శిరీషని పిలిచి "నేను గుడికి వెళ్తానే అమ్మాయి" అంది.

"నేను కూడా రానా అమ్మమ్మా" అంది శిరీష.

"వద్దులేవే నిన్నంతా తలనెప్పన్నావు కదా! ఈ రోజు జనాలెక్కువుంటారు. ఆలస్యమవుతుంది. నేను ఒక్కదాన్నే వెళతాను" అంది బయలుదేరుతూ.

"సరే అమ్మమ్మా జాగ్రత్త! మరి" అని గుమ్మం వరకూ సాగనంపింది శేషమ్మని.

ఇదంతా గమనిస్తున్న సుశీల ఉక్రోషం పట్టలేకపోయింది. తలొంచుకొని లోపలికి వెళ్లబోతున్న శిరీషని "ఇటురా! నీతో మాట్లాడాలి" అని గద్దించి పిలిచింది. "నిన్ను ఏనాడయినా కష్టపెట్టానా! పల్లెత్తు మాటన్నానా! ఎంతో ప్రేమగా చూసుకోవాలనుకున్నాను. కానీ నువ్వు అసలు లక్ష్యపెట్టక, లెక్కలేనట్లు ప్రవర్తిస్తున్నావు. నా అత్తగారితో ఎన్నో అగచాట్లు పడ్డాను. ఏనాడూ నాతో సౌమ్యంగా మాట్లాడి ఎరగదు. ఈ రోజుకి కూడా నాలో శత్రువుని చూస్తుంది. అటువంటి ఆవిడపట్ల అతి చనువు, ప్రేమ కురిపిస్తున్నావు. నా మనసు ఎంత బాధపడుతుందో నీకు అర్థం కాదు" అంది వచ్చే కన్నీటిని తుడుచుకుంటూ.

శిరీష చటుక్కున కిందికి వంగి అత్తగారి కాళ్ళకు దండం పెట్టింది. "మీ మనసు కష్టపడితే నన్ను క్షమించదత్తయ్యా! మిమ్మల్ని ఆవిడ బారినుండీ రక్షించడానికే మీతో ఇలా ప్రవర్తిస్తున్నాను" అంది.

కోడలి మాటలకు సుశీల నమ్మలేనట్లు చూసింది "అదెలా!" అంటూ.

"నేను సైకాలజీలో డిగ్రీ చేసానత్తయ్యా! పెళ్ళి చూపుల నుండీ, పెళ్లయి వచ్చేవరకూ అంతా గమనించాను. కోడలిగా మీరు మంచివారే కావచ్చును. కానీ ఆవిడను మంచి చేసుకోవడంలో విఫలమయ్యారు. చిన్నప్పుడే ఆవిడ భర్త పోవడం వలన అభద్రతా భావం, తెలీని ఒంటరితనం, సంతోషంగా వున్నవారిని చూస్తే ఆవిడలో ఒక విధమైన జెలసీ ప్రవేశించాయి. మీరు తన కొడుకుని కొంగున కట్టుకొని, తనెక్కడ దూరం చేస్తారోనని అంతర్గతంగా భయం. దీని మూలంగా ఆవిడ మిమ్మల్ని దూరం పెట్టారు. కనీసం మీరయినా ఆవిడకి సలహాలు చెప్పి, చనువుగా వెనకాల తిరిగితే ఆవిడ మిమ్మల్ని ప్రేమగా చూసుకునేవారు. కానీ ఆవిడ కసిరినా, తిట్టినా మీలో మీరే కుమిలిపోయి, ఆవిడ పిలిస్తే కానీ ఆవిడ ఛాయలకు వెళ్ళరు. ఇది ఆవిడ భయం అనుకోలేదు. తిరస్కారం అనుకుంది. అందుకే మిమ్మల్ని ఎప్పటికీ తన అదుపులో వుంచుకొని సాధింపులు ఆయుధంగా వాడుతోంది.

సుశీల ఆశ్చర్యంగా వింటోంది. "ఇవన్నీ నీకెలా తెలుసు!"



సుశీల నమ్మలేనట్లు వింటోంది.

'అత్తగారు తనని ప్రేమగా చూసుకునే రోజు వస్తుందా! సాధ్యమా ఇది!' సుశీల ఆలోచనలో వుండగానే, శేషమ్మ గుడి నుండి తిరిగివచ్చింది.

అది గ్రహించిన శిరీష గొంతు పెంచి, అత్తగారి మీద అరవడం మొదలుపెట్టింది. "మీరు నాకు చెప్పక్కరలేదు. నా మంచీ చెడ్డా నాకు తెలుసు. ఇంకోసారి నా విషయాల్లో కల్పించుకొంటే బాగుండదు" అంటోంది.

ఆ మాటలు వింటున్న శేషమ్మకి, శిరీష మీద మొదటిసారిగా కోపం వచ్చింది. కోడలి ముందు తలొంచుకొని మౌనంగా నిలబడ్డ సుశీలని చూసి మనసు కరిగింది. "శిరీషా! నీకు ఎంతిష్టం లేకపోయినా, అత్తగారితో అలానా మాట్లాడడం! అది వెర్రి బాగుల్ది. మాట పడడమే కానీ, అనడం తెలీదు. కొంచెం నెమ్మదిగా చెబితే అదే వింటుంది" అంది లోపలికి వెళ్తూ.

సుశీల తన చెవులను తానే నమ్మలేకపోయింది. అత్తగారిని తన కోడలు మార్చిందా లేక ఆ దేవుడే మార్చాడా! నిజంగా శిరీష చెప్పినట్లు తనకి మంచి రోజులొచ్చాయా! శిరీషవైపు అభిమానంగా చూసింది సుశీల.

శిరీష నవ్వుతూ, "ఇది ప్రారంభం మాత్రమే.. ఆవిడ ప్రేమవర్షంలో మిమ్మల్ని పూర్తిగా తడిపేస్తాను" అంది శేషమ్మ పిలుపుకి లోపలికి వెళ్తూ.

సుశీల మనసు కోడలిపట్ల అభిమానంతో నిండిపోయింది తన సమస్యకు 'పరిష్కారం' చూపినందుకు.

"అమ్మమ్మ గారిని నిశితంగా పరిశీలించి, ఆవిడ సైకాలజీ గ్రహించాను. నేను నిశితంగా పరిశీలించి, ఆవిడ సైకాలజీ గ్రహించాను. నేను మీతో చనువుగా వుండి, మీతో సరదాగా మాట్లాడితే ఆవిడలో మీమీదున్న అయిష్టత, ద్వేషంగా మారే అవకాశం ఉంది. అందుకే నేను అమ్మమ్మగారి పక్షాన చేరి ఆవిడ ప్రేమను పొందాను. మిమ్మల్ని పట్టించుకోకపోవడం, దూరం పెట్టడం అత్తగారిగా మీకు విలువ ఇవ్వకపోవడం ఆవిడ అహాన్ని సంతృప్తిపరచాయి. ఆవిడకి నచ్చినట్లు ప్రవర్తిస్తూ పూర్తిగా నా వశంలోకి తెచ్చుకున్నాను. ఇదివరకులా మిమ్మల్ని సాధించడం మానుకున్నారు. కొన్ని రోజులకు ఆవిడ కోపం మా మీద జాలిగా మారుతుంది. ద్వేషం స్థానంలో అభిమానం కలుగుతుంది"